# GLOBAL RESEARCH CANVAS

ISSN 2394-6427

multidisciplinary, peer-reviewed (refereed) journal

## NATIONAL SEMINAR

**17-18 April-2023**

**युवा पीढ़ी के समग्र विकास में शिक्षा, साहित्य और संस्कृति की भूमिका**

యువత సమగ్రాభివృద్ధి లో విద్య, సాహితీ సంస్కృతుల పాత్ర


**Role of Education, Literature and Culture in the Holistic Development of Youth**

Executive Editor

Dr. P.K. jayalakshmi

Editor

Manoj kumar



**St. Joseph's College for Women (A)**

Visakhapatnam - 530 004

REACCREDITED BY NAAC & ISO 9001: 2015 CERTIFIED

'उठो, जागो और तब तक रुको नहीं जब तक कि तुम अपना लक्ष्य प्राप्त नहीं कर लेते'

# तेलुगु भाषा खंड

141-194

యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ, సంస్కృతుల పాత్ర

1. యువత సమగ్రాభివృద్ధిలో మత్సర గుణము యొక్క ప్రభావం

ఆదార్య అయ్యగారి సీతారత్నం

2. యువతసమగ్రాభివృద్ధిలో వెలవెలబోతున్న విద్య, సాహితీ, సాంస్కృతిక విలువలు

డా. తరపట్ల. సత్యనారాయణ

3. విద్య – యువతను రేపటి నాయకులుగా ఎలా తీర్చుతుంది

డా. నిర్మల

4. భారతీయ సంస్కృతిని పరిరక్షించడంలో యువత పాత్ర

బి. అనిత

5. విద్యా విలువలు – ఆవశ్యకత

డా. కనపాల జోసఫ్

6. రాయలసీమ కథలు - విద్యార్థుల విభిన్న ధోరణులు

కె. నాగరాజు

7. నేటి యువతకు ఆదర్శప్రాయమైన ఏకలవ్యుని విద్యాసముపార్జన

డా. ఓ. రామారావు

8. తెలుగు సాహిత్యం – యువత వ్యక్తిత్వ వికాసం

డా. కీలారి గౌరినాయుడు

9. యువత సమగ్రాభివృద్ధిలో విద్య, సాహితీ సంస్కృతి పాత్ర

కె. అమృతజోత్స్న

10. తెలుగు రాష్ట్రాలలో గిరిజనుల నృత్యాలు - ప్రదర్శన

డా. కె. బాను నాయక్

11. యువత సమగ్రాభివృదిలోసాహితీ సంస్కృతుల పాత్ర

డా. ఉమ్మిడి శాంతి

12. యువతకు స్ఫూర్తి విశ్వామిత్రుని కార్యదక్షత

వై. బుజ్జి

wed (refereed) journal ISSN 2394-5427 GLOBAL RESEARCH CANVAS

# నేటి యువతకు ఆదర్శప్రాయమైన ఏకలవ్యుని విద్యాసముపార్జన

**Dr. O.Rama Rao,**
Associate Professor in Sanskrit,
Govt. Degree College (Men),
Srikakulam.
Cell No.9160914844
E-Mail: ramaraoommi@gmail.com

**పరిచయం:**

వేదవ్యాస మహర్షి విరచితమైన సంస్కృత మహాభారతం సాహితీ లోకంలో ప్రఖ్యాతి గాంచింది. ఏకలవ్యుని విద్యాసముపార్జన మహాభారతంలో ఉన్న ఆదిపర్వం నుండి గ్రహింపబడింది. మన పురాణాదులలో విద్య యొక్క ప్రాముఖ్యం ఉట్టంకించబడింది. విద్య వలనే వ్యక్తులకి సమగ్ర వ్యక్తిత్వం అనేది ఏర్పడుతుంది. విద్య యొక్క ప్రయోజనాలని గురించి హితోపదేశం, మహాభాగవతం ఈ విధంగా పేర్కొంటున్నాయి.

విద్యా దదాతి వినయం, వినయాద్యాతి పాత్రతామ్ ।
పాత్రత్వా ద్ధన మాప్నోతి, ధనా ద్ధర్మం తత స్సుఖమ్ ॥

- హితో 1 - 6

విద్య వినయాన్నిస్తుంది. వినయం వల్ల యోగ్యత, యోగ్యత వల్ల ధనం, ధనం వల్ల ధర్మం , ధర్మం వల్ల ఇహపరలోక సౌఖ్యాలు మానవుడు పొందుతాడు.

ఉ. చదువనివాడజ్ఞుండగు
జదివిన సదసద్వివేక చతురత గలుగం:
జదువగ వలయును జనులకు
జదివించెద నార్యులొద్ద జదువుము తండ్రీ :

పో భాగ - 7 - 130

చదువు చాల ముఖ్యం. చదువుకోనివాడు అజ్ఞానిగా ఉంటాడు. చదువుకొంటే తెలివితేటలు బాగా వస్తాయి. ఇది మంచీ, ఇది చెడూ అనే వివేకం కలుగుతుంది. మనిషి అయిన ప్రతీవాడు తప్పకుండా చదువుకోవాలి. మంచి గురువుల దగ్గర చదివిస్తాను. చదువుకో నాయనా: ” అని తండ్రి హిరణ్యకశిపుడు తన కొడుకు ప్రహ్లాదునితో అన్నాడు.

ఈ సందర్భంగా నేటి యువతకి ఏకలవ్యుని విద్యాసముపార్జన ఏ విధంగా ఆదర్శ ప్రాయమైందో నిరూపించడమే ఈ వ్యాసం యొక్క ఉద్దేశ్యం.

**ఏకలవ్యుని వృత్తాంతలో చింతనీయాంశాలు:**

1. విద్యాభిలాష కలిగి ఉండటం - ఉత్కృష్టులైన గురువులని ఎంపిక చేసుకోవడం.
2. నైరాశ్యం లేకపోవడం - పట్టుదల కలిగి ఉండటం - విలక్షణ మార్గంలో విద్య నేర్వడం.
3. కఠోరమైన శిక్షణతో విద్యాసముపార్జనలో ఉన్నత స్థితిని పొందటం.
4. సమయానుగుణంగా స్వీయ అసమాన విద్యా ప్రదర్శన చేయడం.

5. అసమానతలు ప్రతిభకు అడ్డుకాదు, కారాదు. అనసూయత్వం ఆత్మపరిశీలన - ఆవశ్యక గుణాలు.

6. సత్యనిష్ఠ యొక్క ఆవశ్యకం.

7. గుర్వాజ్ఞ పరిపాలనా ధర్మ నిర్వహణం.

**1. విద్యాభిలాష కలిగి ఉండటం - ఉత్కృష్టులైన గురువులని ఎంపిక చేసుకోవడం:**

ఏకలవ్యుడు ఆటవికుడు అయిన కారణంగా ధనుర్విద్య పట్ల అభిలాష కలిగి ఉత్కృష్టులైన గురువులని ఎంపిక చేసికోదలచుకొన్నాడు. దాని నిమిత్తం ధనుర్విద్యా పారంగతుడైన ద్రోణుని దగ్గరకు వెళ్లాడు.

తతో నిషాదరాజస్య హిరణ్యధనుష: సుత: ।
ఏకలవ్యో మహారాజ ద్రోణమభ్యాజగామ హ॥

సం.భార - అ.131 - శ్లో.31

కాని ధర్మజ్ఞుడైన ద్రోణుడు ఏకలవ్యుడు బోయవాడన్న కారణంగా ఏకలవ్యుని శిష్యునిగా స్వీకరించలేదు.

న స తం ప్రతిజగ్రాహ నైషాదిరితి చింతయన్ ।
శిష్యం ధనుషి ధర్మజ్ఞ: తేషామేవాన్వవేక్షయా॥

సం. భార - అ 131 - శ్లో 32

**2. నైరాశ్యంలేకపోవడం, పట్టుదల కలిగిఉండటం - విలక్షణ మార్గంలో విద్య నేర్వడం:**

తిరస్కృతుడైన ఏకలవ్యుడు నిరాశ చెందక ద్రోణునకు పాదాభివందనం చేసి, తన కోరికను విరమించకుండా పట్టుదలతో కేవలం ప్రతిమా గురువుని కేంద్రంగా చేసుకొని, దానిపైనే పరమోన్నంతంగా ఆచార్య భావాన్ని నిలుపుకొని తీవ్రమయిన నియమాలను పాటిస్తూ, ధనుర్విద్యను అభ్యసించాడు.

స తు ద్రోణస్య శిరసా పాదౌ గృహ్య పరంతప: ।
అరణ్యమనుసంప్రాప్య కృత్వా ద్రోణం మహీమయమ్ ॥
తస్మిన్నాచార్యవృత్తిం చ పరమాస్థితస్తదా ।
ఇష్వ స్త్రే యోగమాతస్థే పరం నియమమాస్థిత: ॥

సం- భార - అ -131 - శ్లో 33,34

**3. కఠోరమైన శిక్షణతో విద్యా సముపార్జనలో ఉన్నత స్థితిని పొందాలి:**

ఏకలవ్యుడు అత్యంత శ్రద్ధతో తీవ్రమయిన అభ్యాసంతో బాణాలను విడవటంలోనూ, స్వీకరించటంలోనూ ఎంతో నైపుణ్యాన్ని సాధించాడు.

పరయా శ్రద్ధయోపేత: యోగేన పరమేణ చ ।
విమోక్షాదానసంధానే లఘుత్వం పరమాప స: ॥

సం. భార - అ.131 - శ్లో .35

**సమయానుగుణంగా స్వీయ అసమాన విద్యా ప్రదర్శన చేయాలి:**

తన అస్త్ర లాఘవాన్ని ప్రదర్శిస్తూ ఏకలవ్యుడు మొరిగే కుక్క నోటిలో ఒకేసారి ఏడు బాణాలను ప్రయోగించాడు.

తదా తస్యాథ భషత: శున: సప్తశరాన్ ముఖే ।
లాఘవం దర్శయన్నస్త్రే ముమోచ యుగపద్ యథా ॥

సం.భార - అ.131 - శ్లో.40

**5. అసమానతలు ప్రతిభకి అడ్డు కాదు, కారాదు. అనసూయత్వం - ఆత్మపరిశీలన, ఆవశ్యక గుణాలు:**

కులీనుడైన అర్జుని కంటే కూడా నిషాదుడైన ఏకలవ్యుడు పట్టుదల , కఠోర పరిశ్రమ, శ్రద్ధా , అకుంఠిత దీక్ష, మొదలైన సద్గుణాలతో అసమాన విలువిద్యా పారంగతుడయ్యాడు. నిషాదుడైన కారణంగా ద్రోణుడు ఏకలవ్యుని తిరస్కరించినా నిషాదిత్వం ఏకలవ్యుని ప్రతిభకి ఉన్నతికి అవరోధం కాలేదు. ఆతని సద్గుణాలే ఆతనిని అసమాన విలువిద్యాపారంగతునిగా చేసింది. కులీనుడైన అర్జునుడు మాత్రం ఏకలవ్యుని ప్రతిభా సంపత్తికి కారణాలు అన్వేషించక, అసూయపడి ఆత్మపరిశీలన చేసుకోక గురువైన ద్రోణునినే తన స్థితిని గూర్చి ఈ విధంగా ప్రశ్నించాడు.

తదాహం పరిరభ్యైక : ప్రీతిపూర్వమిదం వచ: ।
భవతోక్తో న మే శిష్య: త్వద్విశిష్టో భవిష్యతి ॥
అథకస్మా న్మద్విశిష్ట: లోకాదపి చ వీర్యవాన్ ।
అన్యోఽస్తి భవత: శిష్య: నిషాదాధిపతే: సుత: ॥

సం.భార - అ - 131 - శ్లో - 48,49

**6. సత్యనిష్ఠయొక్క ఆవశ్యకం:**

మట్టి ప్రతిమే అయినా నిజగురువు అయిన కారణంగా ఏకలవ్యుడు తనను ద్రోణిని శిష్యునిగా నిరూపించుకొన్నాడు. నేను హిరణ్యధనుషని పుత్రుడైన ఏకలవ్యుడను మరియు ద్రోణాచార్యుని శిష్యుడను ధనుర్వేదంలో పరిశ్రమ చేసాను.

నిషాదాధిపతే ర్వీరా: హిరణ్యధనుష: సుతమ్ ।
ద్రోణశిష్యం చ మాం విత్త ధనుర్వేదకృతశ్రమమ్ ॥

సం.భార - అ - 131 - శ్లో - 45